జిల్లా పార్టీ అధ్యక్షులు కాకానితో ఆదాల భేటీ

నెల్లూరు రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి తో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి నాయకులు పలు అంశాలపైన చర్చించారు. ఆయనతో కలిసి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, మంగల్లపూడి శ్రీకాంత్ రెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, హంషిద్ ఆలీ, కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, షేక్ కరీం, నరసింహారెడ్డి, నాని, శ్రీఆదిత్య తదితరులు ఉన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, డిసెంబర్ 27, ప్రభాత వార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 4130 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 71.784 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 350, ఎస్ఎఫ్సికి 650, పెన్నా డెల్టాకు 1550, కండలేరు వరద కాలువకు1200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.731 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

కామాక్షితాయి నిత్యాన్నదానికి 13 లక్షలు విరాళం

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి నిత్యాన్నదానానికి చెన్నై విల్లివాకంకి చెందిన రామిశెట్టి సురేష్,విజయలక్ష్మి దంపతులు 13 లక్షలు విరాళంగా చెక్కును కార్య నిర్వాహణాధికారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారి గోత్రనామాలతో పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టిన డ్వామా



కోవూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త : కోవూరు మండలం వేగూరు పంచా యతీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రమేష్‌పై ఆరోపణలు రావడంతో ఈ మేరకు శుక్రవారం వేగూరు పంచాయతీలో శుక్రవారం డ్వామా ఏపీడీ మృదుల , ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలు దీనిపై డ్వామాలో పనిచేస్తున్న కూలీలతో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మస్టర్‌లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. కూలీలు హాజరు కాకుండానే వారికి హాజరు వేయడం కూడా ఈ సందర్భంగా అధికారుల బహిరంగ విచారణలో వెల్లడైంది. అయితే ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నానని బహిరంగంగా చెప్పడమే కాకుండా రాజీనామా లెటర్‌ను కూడా డ్వామా అధికారులకు అందజేశారు. అయితే ఈ విచారణలో రమేష్‌పై ఏమైనా చర్యలు ఉంటాయా.. రికవరీ ఉంటుందా అని అధికారులు చెప్పకపోవడం గమనార్హం. ఈ తనిఖీ సందర్భంగా గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు హాజరై పలు విషయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఉదయగిరి ట్యాంక్ బండ్ ముఖ ద్వారా వద్ద ఆదమరిస్తే ప్రమాదం

ఉదయగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి ట్యాంక్ బండ్ ముఖద్వారం వద్ద ఆదమరిస్తే ప్రమాదం తప్పదని స్థానికులు వాపోతున్నారు. ముఖద్వారం వద్ద గతంలో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు ఉదయగిరి ఆనకట్ట అలుగు పారుతుండటంతో ఆ గుంత కనిపించకపోవడంతో ప్రమాదం ఉందని గమణించిన కొందరు అక్కడ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. గుంతను పూడ్చకపోవడంతో ఆ శాఖ సిబ్బందిపై స్థానికులు మండిపడుతున్నారు.

పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలి

ముత్తుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలను వెంటనే తగ్గించాలంటూ పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య అన్నారు. శుక్రవారం పంటపాలెం పంచాయతీలోని వైఎస్ఆర్ విగ్రహం నుంచి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్వేపల్లి మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వెంకటాచలం లోని కసుమూరు విద్యుత్ స్టేషన్ వద్దఎదుట మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేపట్టినవిద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ధర్నాకు సంఘీభావం తెలిపారు. పంటపాలెం నుంచి 50 మంది బయలుదేరి వెళ్ళారని ఆయన తెలిపారు ఆయన వెంట మాదినేని ప్రభాకర్ నాయుడు పోచారెడ్డి సంగారెడ్డి, దిలీప్ రెడ్డి, లెనిన్ తదితరులు ఉన్నారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థినీల జాతీయ సేవా పథకం

ఇందుకూరుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు జాతీయ సేవా పథకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కళాశాల ఉపాధ్యాయురాలు డాక్టర్ వి.శైలజ మాట్లాడుతూ అరటి పంట వేసుకునే రైతులు వైరస్ తెగులు సోకని ఆరోగ్యమైన తోటల నుండి మూడు మాసాల వయస్సు కలిగి రెండు లేదా మూడు కోతలు పడిన సూది పిలకలు మాత్రమే ఎన్నుకోవాలని తెలిపారు. పిలకలను నాటే ముందు 1 శాతం కార్బెండిజమ్ 50 శాతం ద్రావణంతో 5 నిమిషాలు శుద్ధి చేసి తరువాతనే వాటిని నాటుకోవాలని వివరించారు. విద్యార్థినులు రైతులకు అరటి పిలకలు ఎలా శుద్ధి చేసుకోవాలో చేసి చూపించారు. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి వరి పంట రైతులు జీవన ఎరువులు వాడుకుని రసాయన ఎరువుల మోతాదు 25 శాతం తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కొనుగోళ్లకు వెళ్లేటప్పుడు గుడ్డ లేదా జ్యూట్ బ్యాగ్‌లు తీసుకెళ్లడం మర్చిపోవద్దని సూచించారు. ప్లాస్టిక్ వాడకంవల్ల మనుషులకే కాకుండా జంతువులకు, పర్యావరణానికి కూడా హానికరమన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన గళం వినిపించిన వైసిపి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా కదం తొక్కిన వైసిపి శ్రేణులు వైఎస్ఆర్సిపి నగర ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నెల్లూరు నగర నియోజకవర్గంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు మిని బైపాస్ రోడ్డు మహేశ్వరీ పరమేశ్వరి కళ్యాణ మండపం నుంచి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజల పాల్గొని నల్ల రంగు దుస్తులు ధరించి, ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు. పూలే బొమ్మ మీదుగా మిలీనియం సబ్ స్టేషన్ వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు లాంతర్లు చేత పట్టుకొని..ఉరి తాళ్ళు మెడకు తగిలించుకొని, కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ బిల్లులు చెల్లించలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం మిలీనియం సబ్ స్టేషన్ వద్దకు చేరుకొని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు ప్రజలకు పెను భారంగా మారాయనితక్షణమే వాటిని ఉపసంహరించుకునేలా ప్రభుత్వానికి తమ వినతిని తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ అంటూ అబద్ధపు హామీలను గుప్పించి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని అన్నారు. అధికారంలోకి రాకముందు చంద్రబాబు నాయుడు కరెంట్ బిల్లులు అసలు పెంచేది లేదని చెప్పి కరెంటు బిల్లులు భారీగా పెంచి ప్రజలపై భారం మోపారని అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుతో దాదాపుగా 15 వేల కోట్ల రూపాయలు భారం ప్రజలపై పడనుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అబద్ధాలే చెప్పగలరని.. మరోసారి నిరూపించుకున్నారని అన్నారు.పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు సతమతమవుతున్నారని..

తక్షణమే ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుసేని, కార్పొరేటర్లు నీలి రాఘవరావు, యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, మైనార్టీ విభాగం అధ్యక్షులు సిద్దిక్, వాణిజ్య విభాగం అధ్యక్షులు మంచి కంటి శ్రీనివాసులు, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశిత్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటులో ముందడుగు

నెల్లూరులో స్థల పరిశీలన చేసిన ఈఎస్ఐ బృందం

నెల్లూరు రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త ఈఎస్ఐసి ప్రాజెక్టును నెల్లూరుకు తీసుకువచ్చేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషి ఫలితం దిశగా సాగుతోంది. శుక్రవారం విజయవాడ నుంచి ఈఎస్ఐసీ రీజినల్ డైరెక్టర్ ఎ. వేణుగోపాల్, డాక్టర్ ప్రదీప్, దత్తాత్రేయ, రవికుమార్, కర్తార్ సింగ్ లక్కీ, లీలా కుమారిలతో కూడిన ఈఎస్ఐ బృందం శుక్రవారం నెల్లూరు నగరానికి వచ్చి ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో ఉన్న 2.18 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండవీయ ని, ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్‌ను కలిసి నెల్లూరు హెడ్‌క్వార్టర్‌లో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడు పలు అంశాలను వారి దృష్టికి తీసుకుఎ ళ్లారు. నెల్లూరుకు కేటాయించిన హాస్పిటల్‌ను విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు. స్థలాభావం అన్న కారణంతో మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని నాడు వారికి విన్నవించారు. దానిపై పరిశీలించి నెల్లూరులోని ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో అందుబాటులో ఉన్న 2.18 ఎకరాల్లో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో

ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి మేరకు అన్ని అంశాలను పరిశీలించేందుకు ఈఎస్ఐసి బృందం శుక్రవారం పరిశీలన చేశారు. సదరు నివేదికను రెండు మూడు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. దాంతో జిల్లాలో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. హాస్పిటల్ ఏర్పడితే అసంఘటిత కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

సంపద సృష్టి అంటే ప్రజలపై భారం మోపడమేనా : మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు, డిసెంబర్27, ప్రభాతవార్త:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారంటూ ప్రజలు, మీడియా అడిగితే చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి హామీలు అమలు చేస్తామన్నారని అయితే సంపద సృష్టి అంటే ప్రజలపై భారం మోపడమేనా అని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశ్నించారు.రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణంలోని మేకపాటి గౌతంరెడ్డి మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద కూటమి ప్రభుత్వం ప్రజల పై కరెంటు చార్జీల బాదుడుపై వైసిపి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని మెయిన్ బజార్‌మీదుగా ర్యాలీ బిఎస్ఆర్‌సెంటర్, సోమశిలరోడ్డు సెంటర్ల మీదుగా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నాయకులు, కార్యకర్తలతో విద్యుత్‌చార్జీల బాదుడుపై నిరసన తెలిపిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోనని హామీలిచ్చిన చంద్రబాబు నాయుడు అవసరమైతే చార్జీలు తగ్గిస్తానంటూ బూటకపు హామీలు గుప్పించారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కి ఆరునెలలు తిరక్కుండానే జనంపై చార్జీల పిడుగు మోపారన్నారు. ప్రజల తరపున విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ తాము ఈకార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నవంబర్‌నెలలో 6,072 కోట్లు, డిసెంబర్‌లో 9,412కోట్లు కలిపి మొత్తం 15,485కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. రాజధాని నిర్మాణం కోసం 50వేల కోట్లు పెట్టుబడులు పెట్టి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు సన్నద్ధమవుతున్నారని ప్రజలపై ఒక్క రూపాయి భారం పడకుండా చూస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలపై భారం మోపి ఆ మొత్తాన్ని అమరావతిలో పట్టడం ఏమిటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలతో ప్రజలంతా తమ ఇంటికి నగదు

వస్తుందని భావించారని అయితే ప్రజల వద్దనుంచే తీసుకునే విధంగా ఆరునెలల్లోనే ప్రభుత్వం పనితీరు జరిగిందన్నారు. ప్రజల పక్షాన వైసిపి ప్రతి నిత్యం అండగా నిలబడేందుకు తమ అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎప్పుడూ ముందుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పీటిసి సభ్యులు మాజీ సొసైటీ చైర్మెన్‌లు, ఎంపిటిసి సభ్యులు , కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మాట తప్పిన చంద్రబాబు: ప్రజల నెత్తిన విద్యుత్ బిల్లుల మోత

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త విద్యుత్ చార్జిలు పెంపుకు నిరసనగా బుచ్చిరెడ్డిపాళెంలో వైసిపి అధికారప్రతినిది నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నేతృత్వంలో విద్యుత్‌పై వైసిపి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహా నికి పూలమాల వేసి అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు పెద్దఎత్తున నియోజకర్గం స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏడి సతీష్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు వీరిచ లపతిరావు,డిఎల్‌డిఎ చైర్మన్ గోల్లపల్లి విజయ్‌కుమార్, మండల పార్టీ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబు రెడ్డి మాట్లాడుతు ఎన్నికల మ్యానిపెస్టులో విద్యుత్ చార్జీలు పెంచేది లేదని చెప్పిన చంద్రబాబునాయుడు యూనిట్‌కి 1.53 రూపాయాలు పెంచారని విమర్శించారు.గత ప్రభుత్వం హాయంలో స్మార్టు మీటర్లు పెడితే అడ్డుకుంటామని చెప్పిన ఆయన ప్రస్తుతం ప్రతి ఇంటికి ఎలా స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని వారు విమర్శించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల్ని రకరకాలుగా ఇబ్బంది

పెడుతుందని విమర్శించారు. అమ్మఒడిలేదు.... మహిళలకు నెలనెల 15 వందలు వేస్తామన్న చెప్పారు అదిలేదు.... సూపర్‌సిక్స్ పేరుతో ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చారని వారు దుయ్యబట్టారు.7 నెలల చంద్రబాబు పాలనపై ప్రజలు విసిగి పోయారని వారు విమర్శించారు. వైసిపి నాయకులు చెర్లో సతీష్‌రెడ్డి,పడుగుపాడు మల్లికార్జునరెడ్డి, మైనార్టీనాయకులు షేక్.షాహుల్, డాక్టర్ అల్లాబక్షు, బిట్ర గుంట నారాయణయ్య, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కంఠా అనంతమ్మ, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, విడవలూరు మండలనాయకులు మావూలూరు శ్రీనివాసులురెడ్డి, అమ్మత్‌రెడ్డి, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, పెనుబల్లినాయకులు వెంకటేశ్వర్లు, బాస్కర్, ఇస్కపాళెం నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, చింతం చలపతి,మోర్ల భరత్,కౌన్సిలర్ మోర్ల జయంతి, రాజ్‌కుమార్,నాగసుబ్బారెడ్డి, షేక్ బాబు,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజషన్ యొక్క పరిపాలన, నాయకత్వం పై 3 రోజులు శిక్షణ కార్యక్రమం

నెల్లూరు అర్బన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త శుక్రవారం నెల్లూరు డీ ఆర్ డీ ఆ కార్యాలయంలో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజషన్ యొక్క పరిపాలన, నాయకత్వం పై 3 రోజులు శిక్షణలో భాగంగా జిల్లాలో ఉన్న ఏపీఎంలకు సిసి లకు శిక్షణ కార్యక్రమం, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి ఆధ్వర్యం లో జరిగింది. జిల్లా డీ పీ ఎం కామాక్షి, జిల్లా ట్రైనింగ్ టీమ్ సభ్యులు ఖాజా రహంతుల్లా, హరి, నవీన్ లు ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది. డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ సీ బీ ఓ లో 8 రకాల సిస్టంలు 1 కమ్యూనికేషన్ సిస్టం 2 ఫైనాన్స్ సిస్టం 3 ఇన్ఫర్మేషన్ సిస్టం 4 ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ సిస్టం 5 హెచ్ఆర్ సిస్టం 6 నాలెడ్జ్ మేనేజ్మెంట్ సిస్టం 7 ఫీడ్ బ్యాక్ సిస్టం 8 గవర్నమెంట్ అండ్ లీగల్ కంప్లైన్ సిస్టం గురించి తెలియజేసి ఏపీఎంలు, సీసీలతో రోల్ ప్లే చేయించడం జరిగింది అని అన్నారు.

కోవూరుపల్లి లో రెవిన్యూ సదస్సు

బిట్రగుంట డిసెంబర్ 27 ప్రభాతవార్త:బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో శుక్రవారం రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో తహసీల్దార్ సురేష్ కుమార్ పాల్గొని రైతులవద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ లు దొరసాని, రామ్మోహన్ రావు, టీడీపీ నేతలు ఇందూపూరు రామమోహన్ రెడ్డి, నాటకారని భాస్కర్, రంగయ్య, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మృతికి ఎమ్మెల్యే సంతాపం

వింజమూరు,డిసెంబర్27,ప్రభాతవార్త: దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతిపట్ల ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంతాపం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మృతి దేశానికి తీరని లోటు అని ఆర్థికసంస్కరణల ద్వారా దేశప్రగతికి మెట్లు వేసిన మహోన్నత వ్యక్తి మన్మోహన్‌సింగ్ అన్నారు. ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక చట్టాలను తీసుకువచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని , ఆయన మృతి దేశానికి తీరని లోటు అని మన్మోహన్‌సింగ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రగాఢ ససానుభూతిని తెలియజేశారు.

విద్యుత్ చార్జీల పెంపు పై నిరసన కు తరలిన వైకాపా నేతలు

వరికుంటపాడు,డిసెంబర్ 27,ప్రభాతవార్త : విద్యుత్ చార్జీల పెంపు పై నిరసన గా ఉదయగిరి వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరిలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వరికుంటపాడు వైసిపి మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆధ్వర్యంలో పెద్దఎత్తున నేతలు,కార్యకర్తలు తరలివెళ్ళారు.ఈ నిరసన కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్,పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి ఎర్రా ఓబయ్య, నేతలు రాయవరపు మధుసూధన్‌రావు,చెన్నరాయుడు, బాదం నారాయణరెడ్డి,నేతలు కొమ్మలపాటి మాలకొండరావు, శేషం నాగభూషణం,పాలకొల్లు తిరుపతిరెడ్డి,రమేష్,నాగశేషయ్య,భాస్కర్‌రెడ్డి,ఎల్‌వసి నారాయణ,మోహన్,జయపాల్,వెంకటరమణ,వెంకటరత్నం,నాగరాజు ,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది : ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : భారత దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని, దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మృతి పట్ల ఆయన సంతాపం తెలియజేశారు. దేశ ప్రధాన మంత్రిగా 20042014 మధ్య అత్యుత్తమ సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశం ఆర్థికంగా స్థిరంగా ఉందంటే అందుకు ఆయన 1991లో చేపట్టిన సంస్కరణల ఫలితమేనన్నారు. పి.వి నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. ఆర్థిక మంత్రిగానే కాకుండా ఆర్థిక సలహాదారుగా, ప్రధాన విత్త సలహాదారుడిగా, భారత రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, భారత పారిశ్రా మికాభివృద్ధి బ్యాంకు డైరెక్టర్‌గా దేశానికి విశేష సేవలందించి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. మృధు స్వభావిగా, గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడిగా ఆయన ఎదిగిన తీరు ఎందరికో స్ఫూర్తి పాఠమని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విడవలూరులో రెవిన్యూ సదస్సు

విడవలూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త: మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు గ్రామసభ కార్యక్రమం గ్రామ సచివాలయంలో తాసిల్దార్ కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలిపిన యెడల పూర్తిస్థాయి పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా భూమి విస్తరణం తప్పిదాలు జరిగినట్లయితే సరి చేయడం జరుగుతుంది. అనంతరం రైతుల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సదస్సు గ్రామసభ కార్యక్రమాలు విజయవంతంగా నేటితో ముగింపు జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి సాయి చందు, టిడిపి నాయకులు పొన్నలూరు పురంధర్ రెడ్డి, సత్య వోలు సత్యం రెడ్డి, వీఆర్వో దుర్గాప్రసాద్, గ్రామ సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

చేజర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త : ఎరువులు ప్రవేటు దుకాణదారులు అధిక ధరలకు రైతులకు విక్రయిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుం టామని మండల వ్యవసాయాధికారి శశిదర్ హెచ్చ రించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం చేజర్ల సొసైటీకి వచ్చిన యూరియాను వ్యవసాయశాఖ అధికారి శశిదర్ పర్యవేక్షణలో అక్కడే ఉండి రైతులకు అందజేశారు. అలాగే ప్రవేటు దుకాణదారులు వద్ద వ్యవసాయశాఖ సిబ్బందిని ఉంచి అధిక ధరలకు రైతులకు విక్రయించకుండా రైతులకు ఎరువులు అందజేస్తామన్నారు. రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకంలో ఎన్ని ఎకరాలు ఉంటే ఒక్క ఎకరాకి బస్తా చొప్పున రైతులకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. రైతులు నత్రజని అధికంగా వాడడం వల్ల తెగుళ్ళు వస్తాయని తెలిపారు. వ్యవసాయ అదికారుల సూచనల మేరకు రైతులు నత్రజని వాడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటీ సిబ్బంది దొరస్వామిరెడ్డి.వ్యవసాయాధికారిణి మమత పాల్గొన్నారు.

ఆనెమడుగులో అక్రమమద్యం విక్రయాలపై దాడులు

కావలి, డిసెంబర్27 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో చట్టవిరుద్ధంగా మద్యం అమ్ముతున్నవారిపై కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ ఎస్.శ్రీనివాసులు, పోలీసుసిబ్బంది ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఉయ్యాల వెంకమ్మదగ్గర ఉన్న 10 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు.

టిడిపి శాశ్విత సభ్యత్వం తీసుకున్న టిడిపి నేతలు

కావలి, డిసెంబర్27 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ శాశ్విత సభ్యత్వమును తెలుగుమహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరి, టిడిపినేత తిరివీధి ప్రసాద్‌లు తీసుకున్నారు. ఒక్కొక్కరూ లక్షరూపాయలు చెల్లించి శాశ్విత సభ్యత్వాన్ని శుక్రవారం తీసుకున్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతులమీదుగా శ్రీదేవిచౌదరి భర్త రాజ్‌కుమార్‌చౌదరి, తిరివీధి ప్రసాద్‌లు శాశ్వితసభ్యత్వ కార్డ్‌లు అందుకున్నారు.

మైనారిటీ నేతకు పరామర్శించిన ఆదాల

నెల్లూరు రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యం గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నేత మహమ్మద్ ఇక్బాల్‌ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఇక్బాల్‌ను ఆరోగ్యంపై ఆదాల ప్రభాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నాను. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల అండగా ఉంటానని ఈ సందర్భంగా ఇక్బాల్‌కు అందాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇక్బాల్ పరామర్శించేందుకు వెళ్లిన ఆయనతో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, మంగల్లపూడి శ్రీకాంత్ రెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, హంషిద్ ఆలీ, కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, షేక్ కరీం, నరసింహారెడ్డి, నాని, శ్రీఆదిత్య తదితరులు ఉన్నారు.

మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి శుక్రవారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ప్రగతికి మెట్లు వేసిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అన్నారు. ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక చట్టాలను తీసుకొచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటన్నారు. మన్మోహన్‌సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

కోనలో వైభవంగా గోధా దేవి క్షేత్రోత్సవం

పెంచలకోన(రాపూరు),డిసెంబరు27ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ధనుర్మాస శుక్రవారం సందర్భంగా గోధా దేవి క్షేత్రోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందు లో బాగంగా ఆదిలక్ష్మీ అమ్మవారికి గోధాదేవి అలంకారం నిర్వహించి ఉదయం తిరుప్పా వై నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యే కపూల అలంకరణ,పూజలు నిర్వహించారు. తదుపరి అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో గోధా దేవిగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి కోనలో గోధా దేవి క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి నిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి, దర్శనం ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,పులగల నరసింహసిబ్బంది వెంకటసుబ్బయ్య,హరీష్ తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా,ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి,అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి,నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు.

రాపూరు సర్కిల్ ఇనస్పేక్టర్‌గా సత్యనారాయణ భాద్యతలు

రాపూరు,డిసెంబరు27ప్రభాతవార్త : రాపూరు సర్కిల్ ఇనస్పేక్టర్‌గా ఎన్. సత్యనారాయణ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ సిఐగా పనిచేస్తున్న విజయకృష్ణను విఆర్‌కు బదిలి చేస్తూ, ఆయన స్థానంలో బాపట్ల స్పెషల్ బ్రాంచ్ సిఐగా పనిచేస్తున్న సత్యనారాయణను ఇక్కడకు బదీలీ చేశారు. దీంతో ఆయన పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్,ఎఎస్ఐ వెంకటేశ్వర రావు, ఇతర పోలీసు సిబ్బంది నూతన సిఐను కలుసుకోని శుభాకాంక్షలు తెలిపారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు తప్పవు: ఎక్సైజ్‌సిఐ మహమ్మద్ అబ్దుల్ జలీల్

కలిగిరి,డిసెంబర్27,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు కలిగిరి సర్కిల్ (కలిగిరి,వింజమూరు, కొండా పురం, వరికుంటపా డుమండ లాలు) పరిదిలో ఎక్కడైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిసినా , ఎవరైనా సమాచారం ఇచ్చినా అలాంటి షాపులవారిపై కఠినంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎక్సైజ్‌శాఖ కలిగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ షేక్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ తెలిపారు. ప్రభుత్వం బెల్టు షాపులపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.తాముకూడా బెల్టు షాపుల విషయంలో ఉపేషిం చేదిలే దన్నారు.పల్లెల్లో బెల్టుషాపులు నిషేదించడమైందన్నారు. పల్లెల్లో బెల్ట్‌షా పుల నిర్వహణేకా కుండాపొరుగురాష్ట్రాల మద్యం తెస్తున్నా, అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిసినా 9440902523 పోన్ చేయాలన్నారు. పోన్ చేసిన వారి వివరాలు గోప్యంగాఉంచబడుతాయన్నారు.తాను కలిగిరి సరిసర్కిల్ కివచ్చి 45రోజులైందని ఇప్పటికి సర్కిల్ పరిదిలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న 33 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలుకూడా తమతో సహకరించాలని సిఐ తెలిపారు.

బీజేపీ ఇందుకూరుపేట మండలాధ్యక్షులుగా కైలాసం ఏకగ్రీవంగా ఎన్నిక

ఇందుకూరుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశం మండల ఉపాధ్యక్షులు నెల్లూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి బ్రహ్మానందరెడ్డి, జిల్లా కో ఎన్నికల అధికారి వేంపలూరు భాస్కర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ కుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్న అన్ని బూత్ అధ్యక్షులు పాల్గొని మండల అధ్యక్షునిగా కైలాసం శ్రీనివాసులురెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన పేరును మండల బీజేపీ సీనియర్ నాయకులు చిరమణ జనార్ధన్‌రెడ్డి ప్రతిపాదించగా లేబూరు సతీష్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు అందరూ మద్దతు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన మండల అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలను అదే విధంగా కొత్తగా కొంత మంది కార్యకర్తలను చేర్చుకుని మండల పార్టీ అభివృద్ధికి నేను కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి నన్ను మండల అధ్యక్షులుగా ఎంపిక చేసినటువంటి మండలంలో ఉన్న రాష్ట్ర నాయకులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, పి.సురేందర్‌రెడ్డి, మారుబోయిన శ్రీనివాసులు, దువూరు శ్రీనివాసులు, చిరమణ జనార్ధన్‌రెడ్డి తదితరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

మునిస్వామి మృతికి నివాళులర్పించిన మండల నాయకులు

ఉలవపాడు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ఉలవపాడు మండలం పెద్దపుట్టపుపాలెం గ్రామ పంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆవుల జయరాం తండ్రి ఆవుల మునిస్వామి శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఉలవపాడు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, ఎస్.సుధాకర్, ఎం.సుబ్బారావు, టి.రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

చుండిలో టీడీపీ కార్యకర్తల శ్రమదానం

వలేటివారిపాలెం డిశంబరు 27, ప్రభాతవార్త : మండలంలోని చుండి గ్రామంలో స్థానిక తెదేపా కార్య కర్తలు శుక్రవారం శ్రమ దానం కార్యక్రమం చేపటారు. కందుకూరు -పామూరు రోడ్డు నుంచి సచివాలయం మీదుగా ఉత్తరబజారుకెళ్లే రహదారి వెంట పిచ్చిచెట్లుతో నిండి పోయింది.రాకపోకలకు ఇబ్బంది కల్గిస్తుంది.తగిన చర్యలు తీసుకో వాల్సిన సచివాలయ సిబ్బంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.ఈ నేపద్యంలో స్థానిక తెదేపా శ్రేణులు మాలకొండ దేవాలయ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు.పిచ్చిచెట్లను తొలగించి రాకపోకలకు మార్గం సుగమం చేసినట్లు చెరువుపల్లి మాల్యాద్రి తెలిపారు.

మేయర్ దంపతుల ఘన నివాళులు



కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు మండల విద్యాశాఖ అధికారి -2 వై.చెంచు లక్ష్మమ్మ భర్తఎం. శ్రీనివాసులు సంవత్సరిక కార్యక్రమానికి నెల్లూరు నగర మేయర్ స్రవంతి, భర్తజయవర్ధన్ దంపతులు హాజరై ఆయన చిత్రపటానికి పూ లతో ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు.

30న వేలం పాట నిర్వహణ

ఉదయగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలో 30వ తేదీ సోమవారం ఉదయగిరి మేజర్ పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు డీఎల్‌పీఓ ఆధ్వర్యంలో బస్టాండ్ వేలం పాటు, 10 రూముల కూరగాయాల మార్కెట్, ఖండమైన ఇనుప సామాగ్రి వేలం పాట నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఆకుముడత తెగుళ్ల నివారణపై అవగాహన

సైదాపురం, డిసెంబర్ 27, ప్రభాత వార్త : మండల పరిధిలోని పా లూరు, లింగసముద్రం గ్రామ రైతు సేవ కేంద్రం పరిధిలో పొలం పిలు స్తోంది కార్యక్రమంలో భా గంగా మండల వ్యవ సాయ శాఖాధికారిణి హైమావతి శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఆధునిక సాగు పద్ధతిలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలతో వ్యవసాయాన్ని మార్చుకునేందుకు రైతులకు అవగాహన కల్పించారు. వరిలో ఆకుముడత తెగుళ్ల నివారణపై ఆమె రైతులకు పలు సూచ నలు అందించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులుసుబ్బ రాజు,వెంకటసుబ్బ రాజు, వ్యవసాయ సహా యకులు శ్యామ్, రాజా రావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళి

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి వైసిపి అధికార ప్రతినిది నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి ఘన నివాళులర్పిం చారు.బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పిం చారు.ఈ రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతుమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ని ప్రతి భారతీయుడు గుర్తించుకోవాలని అన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని అన్నారు. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన మహానుభావుడు అని కొనియాడారు.ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు చెర్లో సతీష్‌రెడ్డి, పడుగుపాడు మల్లికార్జునరెడ్డి, మైనార్టీనాయకులు షేక్. షాహుల్, డాక్టర్ అల్లాబక్షు, కౌన్సిలర్లు షేక్ షకీలా బేగం, కంఠా అనంతమ్మ, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, విడవలూరు మండల నాయకులు మావూలూరు శ్రీనివాసులురెడ్డి, అచ్యుత్‌రెడ్డి, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, కౌన్సిలర్ యానాది రెడ్డి, కౌన్సిలర్ బిట్రగుంటప్రమీలమ్మ,బిట్రగుంట నారాయణరావు,పెనుబల్లినాయకులు వెంకటే శ్వర్లు,బాస్కర్, ఇస్కపాళెం నాయకులు కోదూరు మధుసూదన్‌రెడ్డి ,చింతం చలపతి,మోర్ల భరత్,కౌన్సిలర్ మోర్ల జయంతి, రాజ్‌కుమార్,నాగసుబ్బారెడ్డి,షేక్ బాబు, పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నిరసనకు హాజరుకాని మండల ముఖ్యనేతలు
సమాచారలేదన్న మండల ప్రజాప్రతినిధులు

వలేటివారిపాలెం డిశంబరు 27, ప్రభాతవార్త : విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా శుక్రవారం కందుకూరులో వైసీపీ ఇన్‌చార్జీ మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వ ర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వలేటివారిపాలెం మండలం నుంచి పలువురు ముఖ్యనేతలు హాజరు కాలేదు .వైసీపీ కా ర్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేసినప్పటికిని కం దుకూరు వైసీపీ ఇన్‌చార్జీ కార్యాలయం నుంచి గానీ మండల వైసీపీ అధ్యక్షుడుని నుంచిగానీ తమకు పూర్తి సమాచారం లేదని పలువురు కార్యకర్తలు, నేతలు ఆరో పిస్తున్నారు.ఈ నేపద్యంలో కార్యక్రమానికి మండలం నుంచి పెద్దగా జనం హాజరు కాలేదు.మండలం నుంచి వైసీపీ సీనియర్ నేత అనుమోలు లక్ష్మినరసింహం,అనుమోలు సుబ్బారావు, పోలినేనిపాలెంఎంపీటీసీ చింతల పూడి రవీంద్ర,వీవీపాలెం నుంచి గుత్తా గోపి,కట్టా హనుమంతరావు,పొట్టేళ్ల అంజయ్య ,సతీష్‌యా దవ్,బండివారిపాలెం రాధాకృష్ణ,అంకభూపాలపురం నుంచి ఒకరిద్దరు మినహా మిగిలిన గ్రామాల నుంచి పెద్దగా హాజరుకాలేదు.ప్రధానంగా ఎంపీపీ,జెడ్పీటీసీతోపాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ రవీంద్ర మినహా మిగిలిన ఎంపీటీసీలుతోపాటు ముఖ్యనేతలు ఎవరూ హాజరు కాలేదు.అదేవిధంగా పోలినేని చెరు వు,చుండి,అయ్యవారిపల్లె,అమ్మపాలెం, పోకూరు ,బదేవారిపాలెం ,నలదల పూరు, శాఖవరం, రోళ్లపాడు, లింగపాలెం, కాకర్లపాలెం, శింగమనేనిపల్లె, కొండారెడ్డిపాలెం తదితర గ్రామాల నుంచి కార్యకర్తలు సైతం పాల్గొనకపోవడం గమనార్హం.ఇందుకు ప్రధాన కారణం సమాచారంలోపంగా పలువురు బావిస్తున్నారు.గతంలో మండలపార్టీ అధ్యక్షుడుకి ఇన్‌చార్జీ కార్యాలయం నుంచి కార్యక్రమాల వివరాలు అందించేవారు.ఆయన మండలంలోని అన్ని గ్రామాలబాధ్యులకు సమాచారం తెలియచేసి నిరసన కార్యక్రమానికి జనాన్ని రాబట్టేవారు.ఈ సారి ఎవరికివారే యమునా తీరా అన్నచందంగా తయారైంది .ప్రస్తుతం మండలపార్టీ అధ్య క్ష నియామకంలో మార్పులు చేర్పులు చోటు చేసుకోబోతుండడంతో నిరసన కార్యక్రమం గురించి గ్రామాల బాధ్యతలకు పూర్తి స్థాయిలో ఎవరూ అందించిన దాఖలాలు లేవు.ఈ విషయమై పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ తమకు సమాచారం తెలియదన్నారు.నిరసన కార్యక్రమ సమాచారం తెలిసిన హాజరుకాని నేతల ంతా అసమ్మతివాదులని పలువురు వాఖ్యానిస్తున్నారు.

కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

కావలి, డిసెంబర్27 ప్రభాతవార్త : భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోమ్‌మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండి స్తూ శుక్రవారం కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన మైనార్టి, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన నినాదాల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆనంద్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, గంధం ప్రసన్నాంజనేయులు, బాలకృష్ణ, కరవది భాస్కర్, పసుపులేటి పెంచలయ్య, మాల్యాద్రి, కె.నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎల్.శ్యామల, ఎస్.మల్లి, చిన్ని వరప్రసాద్, ప్రభాకర్, ఎస్‌కె.జిలాని, సిరాజ్, షంషా, ఆయుబ్, చాంద్‌బాష, జెపి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, సుకుమార్, తదితరులు పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో భారతరాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ హోమ్‌మంత్రి అమిత్‌షా మాట్లాడారన్నారు. భారతరాజ్యాంగం కల్పించిన హక్కుల్రద్వారా భారతరాజ్యాంగంమీద ప్రమాణంచేసి పదవులు అనుభవిస్తున్న పాలకులు రాజ్యాంగ నిర్మాతనే అవమానించడం దారుణమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా కాలంగా రాజ్యాంగంమీద దాడిచేస్తుందన్నారు. రాజ్యాంగంయొక్క మౌలిక స్వరూపాన్ని, స్ఫూర్తిని దెబ్బతీయడానికి అనేక కుటిలయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని అమలుచేయాలని ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగమే అమిత్‌షా వ్యాఖ్యలన్నారు. రాజ్యాంగం దేశప్రజలందరికి హక్కులు విధిస్తూ రక్షణకల్పిస్తే మనుస్మృతి కులంవివక్షను, మతవివక్షను, స్త్రీని బానిసగా చూసే విధానాలను కల్పిస్తుందని ఇది నేటి ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసంచేసే మద్యయుగాలనాటికి దేశాన్ని తీసుకుపోవాలని బిజెపి ప్రయత్నిస్తుందని దుయ్యబట

వేడుకగా అయ్యప్పస్వామి మెట్ల పూజ

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణు గోపాల స్వామి వారి సన్నిధిలో అయ్యప్ప స్వామి మెట్ల పూజ వేడుకగా నిర్వహించారు. అయ్య ప్పస్వాములు భక్తి శ్రద్ధలతో భజనలు చేశారు భజన కార్యక్రమం అనంతరం మెట్లపైన కర్పూరం వెలిగించి అయ్యప్పస్వామికి కర్పూర హారతిని ఇచ్చారు. నారాయణస్వామి,బాలకృష్ణస్వామి కార్యక్రమాలను పర్యవేక్షించారు. అయ్యప్పస్వాములు భక్తి పారవశ్యంతో చేసిన ఈకార్యక్రమానికి అయ్యప్పస్వాములే కాకుండా భక్తులు కూడా పెద్దఎత్తున పాల్గొన్నారు. భజన కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేశారు.

నందిగుంటలో రెవెన్యూ సదస్సు

వింజమూరు ,డిసెంబర్ 27 ,ప్రభాతవార్త: వింజమూరు మండలం నందిగుంట గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామస్తులు సద్వినియోగపరచుకొని భూసమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు 14మంది తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెల్త్ క్లినిక్ ను ఆకస్మిక తనిఖీ

వింజమూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త: వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలోని హెల్త్ క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెల్త్ క్లినిక్‌లోని పలు రికార్డుల ను ఆర్‌సిహెచ్, హెచ్‌ఎంఐఎస్, సిఎన్ ఎస్‌ఎం, సిఎం, ఎంవైవై నేషనల్ ప్రోగ్రామ్స్‌కు సంబంధి ంచిన రికార్డులను జిల్లా ప్రోగ్రామ్ అధికారి రమేష్, అసిస్టెంట్ అధికారిణి సైని పరిశీలించి ఎఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామంలోని చిన్నపిల్లలు, తల్లులను , గర్భవతులను సందర్శించి ఎఎన్ఎంలు , ఎంఎల్‌హెచ్‌పిల సేవలను అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఒ సక్కుబాయమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు ,సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, ధూన్సీ, హెల్త్ అసిస్టెంట్ గురవయ్య, నాగరాజు, ఎంఎల్‌హెచ్‌పి మల్లీశ్వరి, ఎఎన్ఎం ఎస్.కె.మునీషా, ఆశవర్కర్లు భార్గవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసిన విజయన్

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కే.జనార్ధన్ నాయుడుని శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో మర్యాదపూర్వకంగా విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ మర్యాదపూర్వకంగా కలిశాడు. ఇటీవల కాలంలో ఎస్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే.జనార్ధన్ నాయుడు శుక్రవారం తొలిసారిగా నెల్లూరుకి ఇచ్చేశాడు. విద్యుత్ భవన్‌లోని విజిలెన్స్ విభాగపు కార్యాలయానికి విచ్చేసిన ఆయనకి, విజయన్ శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్ చౌర్యం అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడికక్కడ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారికి జరిమానాలు విధించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆకురాతి అశోక్, గోకర్ణం, మునీంద్ర, ఎస్సై పుల్లారెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటు

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం : మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గొప్ప ఆర్థిక వేత్త, నిరాడంబరుడు, దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించిన మేధావి, భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి బాధాకరమని అన్నారు. మన్మోహన్‌సింగ్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా పని చేశానని మన రాష్ట్రానికి ఆయన ఎంతో సహకరించారని అన్నారు.మన్మోహన్‌సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించి అండగా నిలవాలని కోరుకుంటున్నానని ఆయన ప్రకటనలో తెలిపారు.

బిజెపి మండలాధ్యక్షుడుగా విజయబాస్కర్‌రెడ్డి

చేజర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులుగా రెండోసారి గుండాల విజయబాస్కర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల బిజెపినాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపినాయకులు ఆదేశాల మేరకు చేజర్ల మండలం బిజెపి కార్యలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో గుండాల విజయబాస్కర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఎన్నికల అధికారిగా భారతీయ జనతాపార్టీ సీనియర్‌నాయకుడు కుడుముల సుదాకర్‌రెడ్డి హాజరై ప్రవీరణ పత్రాలను అందజేశారు. బాస్కర్‌రెడ్డిని భారతీయ జనతాపార్టీ మండల సీనియర్‌నాయకులు బత్తల కృష్ణయ్య,కుంకు బాలయ్యనాయుడు, తెల్లపాటి వెంకట రామానాయుడు, వరి కూటి ప్రేమచంద్, బలపరిచారు. అనంతరం బాస్కర్‌రెడ్డి మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపిని బలోపేతం చేసుందకు కృషి చేస్తామన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ కమిటి సభ్యులు,క్రీయాశీలక సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

కావలిరూరల్, డిసెంబర్27 ప్రభాతవార్త : దివంగతనేత, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం భారతదేశానికి తీరనిలోటు అని సామాజిక కార్యకర్త ఐ.సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలియచేశారు. దేశప్రధానిగా అనేకసార్లు ఆర్థికమంత్రిగా పనిచేసి అపారమైన అనుభవంతో ఆర్థికసంస్కరణలు చేపట్టి పేద,బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఎన్నోరకాల పథకాలను తీసుకువచ్చిన అమిత మేధావిగా సుమారు 30 సంవత్సరాలు రాజ్యసభ సభ్యులుగా, ప్రణాళికసంఘం ఉపాధ్యక్షులుగా వెనుకబడిన తరగతులకు 27శాతం రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తిగా అనేక ఉన్నతపదవులు చేపట్టి దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఇందిరాగాంధి శాంతి పురస్కారం, పద్మభూషణ్ అవార్డు పొందిన మాజీ భారత ప్రధానమంత్రి అని పరిపాలనలో అన్నిఅవకాశాలు, మెళకువలు పొందిన వ్యక్తి అని, ఆయన మరణం భారతదేశానికి తీరనిలోటు అని ఆయనకు ఘననివాళి అర్పించడం జరిగిందని తెలియచేశారు.

తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా షేక్ నాగూర్ వలి

కందుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన షేక్ నాగూర్ వలి కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యా హ్న భోజన పథకం అమలు చేస్తున్న తరుణంలో ఆ కార్యక్ర మంలో పాలుపంచుకోవడానికి ఎమ్మెల్యేని ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మస్తాన్‌వలి, టి.సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది అక్రమ్ పాల్గొన్నారు.

20.6కి చేరిన నీటి మట్టం

లింగసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త : రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 20.6 అడుగులకు చేరింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోనికి నీరు వచ్చి చేరడంతో నీటిమట్టం పెరిగిందని, ప్రాజెక్టు అధికారులు తెలిపారు. నీటి ప్రవాహం పెరిగి 21 అడుగులకు చేరితే గేట్లు ఎత్తి నీటిని మన్నేరుకు విడుదల చేస్తామని తెలిపారు.

రెవిన్యూ సదస్సు 120 అర్జీలు తహసిల్దారు

సంగం డిసెంబర్ 27 ప్రభాతవార్త : సంగం మండలంలో 11 గ్రామాలలో ఇప్పటి వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసిల్దారు సోమ్లానాయక్ తెలిపారు. 120 అర్జీలు కూడా రావడం జరిగిందని తెలిపారు.జెండాదిబ్బలో రెవిన్యూ సదస్సును నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు సమస్యలు పరిష్కరిం చుకునే ందుకు రెవిన్యూ సదస్సుకు వస్తున్నారని తెలిపారు. రెవిన్యూ సదస్సులు ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆయన తెలిపారు.ప్రజలు రెవిన్యూ సదస్సులు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరకంబాకం పద్మమ్మ, ఆర్ఐ .నారాయణ, విఆర్ఒ, తెలుగుదేశం నాయకులు నారాయణ ాయుడు, పర్వతాల వెంకటరత్నం, నరేష్ చౌదరి, వేణుబాలు, కృష్ణయ్య, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అవార్డులు అందుకున్న కావలి ఐఎంఏ వైద్యులు

కావలి, డిసెంబర్27 ప్రభాతవార్త : జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 99వ వార్షికోత్సవ అవార్డుల ప్రధానోత్సవంలో కావలి ఐఎంఏ వైద్యులు జాతీయస్థాయి అవార్డులు అందుకుని కావలి బావుటాను ఎగురవేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్, జె.నాయక్‌ల చేతులమీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కావలి ఐఎంఏ చిన్నబ్రాంచ్ అయినప్పటికి ఉత్తమ ప్రదర్శన, సేవాభావాలు కలిగిఉందని, అంతేకాకుండా ప్రత్యేకంగా నిర్వహించిన రక్తదానశిబిరం అత్యుత్తమమని కొనియాడారు. కావలి ఐఎంఏ అధ్యక్షులు, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ వి.గోపి, ట్రెజరర్ డాక్టర్ పామూరి శివప్రసాద్‌లు ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ జాతీయస్థాయిలో కావలి ఐఎంఏకు అవార్డులు లభించడం కావలి ఐఎంఏ డాక్టర్ల అందరి సేవాభావం, ఐకమత్యం అందుకు నిదర్శమన్నారు. జాతీయస్థాయిలో అవార్డులు లభించడం ఎంతో ఆనందంగా ఉందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కామంచి సుబ్బారావు తెలిపారు.

రెవిన్యూ సదస్సులను సద్వీనియోగం చేసుకొండి

వరికుంటపాడు,డిసెంబర్ 27,ప్రభాతవార్త : భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వీనియోగం చేసుకొవాలని డిప్యూటి తహసీల్దార్ నిమ్మల.వెంచయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పు చెన్నంపల్లి,తూర్పు బోయమడుగుల గ్రామాల్లో రెవిన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రజలు 10 అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటి తహసీల్దార్ చెంచయ్య మాట్లాడుతూ రైతుల యొక్క భూ సమస్యలను తెలుసుకోని ,ఆ సమస్యలను ఆన్‌లైన్ లో నమోదు చేసి వాటి పరిష్కారానికి కృషి చేసేలా ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహిస్తుందని కాబట్టి మండల ప్రజలు ఈ సదస్సులలో తమ సమస్యలను తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమములో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ సహాయకులు శ్రీనివాసులు, తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు బక్కా ఆంతోని,ఆదెయ్య ,రైతులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలన

వరికుంటపాడు,డిసెంబర్ 27,ప్రభాతవార్త : గత కొద్ది రోజులగా కురుస్తున్న వర్షాలకు మండలంలో దెబ్బతిన్న పంటలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ పరిశీలించారు.మండలంలోని ఇస్కపల్లి,గొల్లపల్లి,యర్రంరెడ్డిపల్లి,పెద్దిరెడ్డిపల్లి,తూర్పుదొంపిదొడ్ల గ్రామాల్లో కోత దశలో ఉన్న మినుము పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 550 ఎకరాల్లో కోత దశలో ఉన్న మినుము పంట వర్షాలకు పైరు పైనే మొలకెత్తే అవకాశం ఉన్నదని,మరోక సారి వర్షం పడితే పంట పూర్తి స్థాయిలో దెబ్బతింటుందని అన్నారు.పంట నష్టం నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఏపీ జానపద కళాసంఘం కార్యవర్గ ఎన్నిక

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : విజయవాడలో ఆంధ్రప్రదేశ్ జానపద కళాసంఘం కార్యవర్గ నియమించడం జరిగిందని రాష్ట్రంలో అన్ని జిల్లాలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కోశాధికారులు భాగంగా నెల్లూరు జిల్లాకి ఆంధ్రప్రదేశ్ జానపద కళా సంఘం రాష్ట్ర ఉప కోశాధికారి ఆర్.వంశీకృష్ణారెడ్డి నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఐఆర్ కృష్ణబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ నాయక్ అన్ని జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణాలపై విచారణ జరిపించాలి

వెంకటాచలం,డిసెంబర్ 27, ప్రభాతవార్త: జగనన్న కాలని నిర్మానాల్లో భారీగా అవినీతి పాల్పడి కోటి 95 లక్షలు స్వాహా జరిగినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ వెంకటాచలం ఎంపిడీఓ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో కాంట్రాక్టర్లు, నాయకులు కుమ్మక్కై పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారన్నారు. జగనన్న కాలనీలలో లెవెలింగ్ పేరిట అవినీతి.అక్రమాలు గత వైసీపీ ప్రభుత్వం అనికేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో కింద 244 పక్కా ఇల్లు మంజూరయ్యాయి ఇల్లులు పూర్తికాకుండానే కొన్ని ఇళ్లకు బేస్మెంట్లు కూడా కట్టకుండానే వైసీపీ నేతలు రూ.కోటి 95 లక్షలు బిల్లులు డ్రా చేసుకొని స్వాహా చేశారు.వైసీపీ నేతలు,కాంట్రాక్టర్లు,అప్పటి అధికారులు కుమ్మక్కై ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునే పేదవాడికి సరఫరా చేసే,ఇసుక,స్టీల్,సిమెంట్ లను అందకుండా మధ్యలోనే నొక్కేశారు.విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి నిజానిజాలను నిగ్గు తేల్చి మెక్కేసిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి పేదవాడికి మంజూరైన ఇళ్లను పూర్తిగా నిర్మించి ఇవ్వండి మెక్కేసిన సొమ్మును రికవరీ చేసి అవినీతి,అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తామని హామీఅ ఇచ్చిన ఎంపిడిఓ.ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ సత్తార్ సాహెబ్,టిడిపి నేతలు చెమికల కిష్టయ్య,కాకి నిరంజన్,షేక్ మౌలాలి,గుండెబోయిన వెంకటేశ్వర్లు,చెమికల పుట్టయ్య,షేక్ మస్తాన్ మరియు అనికేపల్లి,గొలగమూడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ అబద్దపు ప్రచారాలు మనుకో

కందుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : గత పాలకులు 15 సంవత్సరాల నుంచి రాళ్లపాడు నిర్వహన ఎందుకు పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలో రాళ్లపాడు ప్రాజెక్టు కేటాయించిన నిధులు ఎవరు జేబులోకి వెళ్లాయి, రాళ్లపాడు ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేది మా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అని పట్టణ ప్రధాన కార్యదర్శి ముప్పు శ్రీనివాసులు యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తులో సాంకేతిక కారణాలను జరిగితే వాటిని మరోరకంగా మాట్లాడటం మీకు తగదని అనానరు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న కుడి గేటు మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే సమీక్షిస్తున్నారు. అలాగే అధికారులతో మాట్లాడుతూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో నీరు కుడి కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు అందించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఆ పనులు కూడా ఇప్పటికి చివరి దశలో చేరాయన్నారు. వాస్తవాలను బయటకి తెలియనీయకుండా స్వార్థంతో బుద్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడిన మాటలు తగదు అని హితవు పలికారు. ఇకనైనా బుద్ది తెచ్చుకొని ప్రజలతో సవ్యంగా నడవాలని, మీ మాట తీరు నడవిక మారాలని లేకపోతే ప్రజలేతగిన బుద్ది చెబుతారని అన్నారు. మరొక్కసారి ఇలాంటి అబద్దపు ప్రచారాలు చేస్తే మూల్యం భారీగా చెల్లించుకుంటారని అన్నారు. మాట్లాడే ముందు కొంచెం ఆలోచించి మాట్లాడాలని, పక్క నియోజకవర్గాల్లో ఏకవచనంతో మాట్లాడితే ఇక్కడ కుదరదు, అలాగే మా నాయకులు కూడా మీపై మాట్లాడే ప్రతి మాట కూడా గౌరవప్రదంగానే ఉంటుందని, అమర్యాదగా మాట్లాడటం మా పార్టీ నైజం కాదు, ప్రతిపక్షాలు అంటే ప్రజల వైపు నిలబడడమే గాని ప్రభుత్వం పై బురద జల్లడం కాదు, వాస్తవాలు ముందు బయటపడతాం ప్రజల ముందు మిమ్మల్ని దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు.

ఓనీల వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పోతుల

కందుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : కందుకూరులోని ఎస్‌వీఎస్ కళ్యాణ మండలంలో బడేవారిపాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి సింహాద్రి మనువరాలు ఓణీలు వేడుకలో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పాల్గొని చిన్నారి హంసిని ఆశీర్వదించారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటేనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి ప్రజల అభ్యుదయానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఆధార్, ఉపాధి హామీ పథకం, ఆర్‌టీఐ వంటి అనేక చట్టాలు రూపుదిద్దుకున్నాయన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

జాబ్‌మేళాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : నిరుద్యోగ యువతీ యువకులు ఎక్కడ జాబ్‌మేళా నిర్వహించినా దానిని పూర్తిసాయిలో సద్వినియోగం చేసుకో వాలని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్ , సీడాప్ సంయుక్తంగా జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలో ముత్తూట్ ఫైనాన్స్ , టీసీఎల్, రిలయన్స్ రీటైల్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి మంచి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ ఇంటర్వ్యూలకు 41 మంది హాజరు కాగా 17 మందికి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఎస్‌డీవో అబ్దుల్ ఖయ్యూం ఎంపికైన వారిని ప్రత్యేకంగా అభినందించారు.

తేలికపాటి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల రైతులు రెవెన్యూ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సుల్లో వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పూర్తి వివరాలతో ఒక అర్జీ రూపంలో ఈ సదస్సులో అందజేస్తే వాటిని నిశితంగా పరిశీలించి తేలికపాటి సమస్య అయితే అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుని అర్జీదారునికి తగు న్యాయం చేసేలా తమవంతుగా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సదస్సుకు రైతులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి , రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, పంచాయతీ కార్యదర్శి సలీమ్, గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

షిరిడీ సాయి మందిరంలో ఘనంగా అన్నదానం

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో మార్గశిర శుక్రవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నికిలేష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

ఖాదర్ బాషా ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : సీపీఎం సీనియర్ నాయకులు షేక్ ఖాదర్‌బాషా ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం నేతలు పేర్కొన్నారు. కోవూరులోని సీతాపోలయ్య భవనంలో శుక్ర వారం ఖాదర్‌బాషా సంస్మరణ సభ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా పలువురు నేతలు మాట్లాడుతూ సీఐటీ యూ అధ్యక్షునిగా కోవూరు మండల కమిటీలో ఖాదర్‌బాషా మంచి సేవలు అందించారన్నారు. దీంతో పాటు భవన నిర్మాణ కార్మిక సంఘంలో కూడా కీలకపాత్ర పోషించి ఆ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే నష్టపరిహారం ఇప్పించడంలో విశేషంగా కృషి చేసేవారన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్స్, వేసవి విజ్ఞాన తరగతులు, మజ్జిగ చలివేంద్రాల ఏర్పాటు , కరోనా సమయంలో పేదలకు ఆహార పొట్లాల పంపిణీ విషయంలో ఆయన చురుకుగా పాల్గొన్నారన్నారు. తాను చనిపోతే నా దేహంపై ఎర్రజెండా కప్పి కమ్యూనిస్టుగా సాగనంపాలని ఆయన చివరి కోరికను ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో జరపడం ఖాదర్‌బాషాకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జె.వెంకమరాజు, కామ్రేడ్ శేషయ్య, సుబ్బారావు, బుజ్జయ్య, ఎస్‌కే బాబు, గోగుల శ్రీనివాసులు, చాన్‌బాషా, షేక్ రియాజ్, తదితరులు ప్రపంగించారు. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్, ఆఫ్

భారతదేశం దూరదృష్టికలిగిన గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయింది

కావలిరూరల్, డిసెంబర్27 ప్రభాతవార్త నీతి, నిజాయితీ కలిగిన మహోన్నతమైన దూరదృష్టికలిగిన గొప్ప రాజనీతిజ్ఞుడిని భారతదేశం కోల్పోయిందని మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రజావైద్యులు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు తెలియ చేశారు. కావలి పట్టణంలోని పియస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ హాస్పిటల్‌నందు శుక్రవారం డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో భారతమాజీ ప్రధాని ఆర్థిక సంస్కరణల రూపశిల్పి పద్మవిభూషణ్ డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సాధారణ కుటుంబంలో జన్మించి 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాలు భారతప్రధానిగా 33 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా భారత దేశానికి సేవలందించడం జరిగిందని తెలియచేశారు. ఆర్థికశాఖామంత్రిగా, ప్రణాళికాసంఘం అధ్యక్షులుగా, ఆర్‌బిఐ గవర్నర్‌గా, సమాచార, హక్కుచట్టం, ఉపాధిహామీ పథకంలకు వన్నెతెచ్చిన మేధావి అని తెలియచేశారు. వారులేని లోటు ఎవరూ తీర్చలేనిదని పార్టీలకతీతంగా ఒక మహోన్నతమైన నిజాయితీ పరుడిని భారతదేశం కోల్పోయిందని తెలియచేశారు. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని బాధాతప్త హృదయముతో కోరుకుంటున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవఅధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి,కె.మల్లికార్జునరెడ్డి,రత్నం, ఉదయ్‌కుమార్ ,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాభూములు అక్రమించారంటూ తహసిల్దారుకు ఫిర్యాదు

నంగం డిసెంబర్ 27 ప్రభాతవార్త నంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో మాపట్టా స్థలాలను అక్రమించారంటు భాదితులు రెవిన్యూ సదస్సులో తహ సిల్దారు సోమ్లానాయ్‌కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాకుమాని సుధీర్ మాట్లాడుతు జెండాదిబ్బ గ్రామంలో 2010 లేవుట్‌లో మేము అందరం 59 ప్లాట్లు లేవుట్‌లో కొనుక్నాం అని ఆయ తెలిపారు. అయితే కరోనా సమయం లో కొంతమంది కాలువ పోరంబోకులో గుడిసెలు వేసుకుంటు మాప్లాట్లులు కూ డా ఆక్రమించారు. ఈ విషయాన్ని మేము గతంలో అదికారులకు తెలియ చేయ డం జరిగిందని అన్నారు. జిల్లా సర్వేయర్ కూడా వచ్చి పరిశీలించారు.ఇది పట్టా పొలమేనని వారు తీర్మానించారు. అప్పట్లో హద్దు రాళ్ళు కూడా వేయడం జరి గింది. ఆక్రమణ దారులు వాటిని కూడా పీకి వేశారు. ప్రశ్నిస్తే దౌర్జన్యానికి దిగు తున్నారని వారు వాపోయారు. మేము డబ్బుపెట్టి కొన్న పట్టాభూములు అక్ర మించడం ఎంత వరకు సమంజిసమని వారు ప్రశ్నిం చారు. ఈవిషయమై తహ సిల్దారుని ప్రశ్నించగా స్థలం వద్దకు వెళ్లి పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తా మని చెప్పారు.అయితే బాధితులు మాత్రం తమకు న్యాయం జరిగే వరకు పో రాటం చేస్తామని, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళతామ ని,న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

కావలి, డిసెంబర్27 ప్రభాతవార్త పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని వైసిపి పోరుబాట నిరసన ప్రదర్శన శుక్రవారం కావలిలో హోరెత్తింది. వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి నాయకత్వంలో వైసిపి పోరు బాట నిరసన ప్రదర్శన సాగింది. కావలి ట్రంకురోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉదయగిరి రోడ్డులో ఉన్న ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంవరకు నిరసన నినాదాల ప్రదర్శన చేపట్టారు. విద్యుత్ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు వైసిపి పోరుబాట నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరెంటుచార్జీల బాదుడేబాదుడుకు దిగారన్నారు. విపరీతంగా పెంచిన కరెంటు చార్జీలతో ప్రజలు అతలాకుతలమౌతున్నారన్నారు. మాయమాటలుచెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై ట్యాక్స్‌ల భారాన్ని మోపుతుందన్నారు. జగనన్నపాలనే శరణ్యమన్న భావనలోకి ప్రజలు వచ్చేస్తున్నారన్నారు. పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించి ప్రజల మన్ననలను పొందాలని ఆయన కోరారు. వైసిపి జిందాబాద్, జగనన్న, ప్రతాపన్న జిందాబాద్ అంటూ కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వైసిపి నేతలు కనమర్లపూడి వెంకటనారాయణ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, వరుసు మాల్యాద్రి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, పులిచక్రపాణి,నాగేశ్వరమ్మ, డాబాకృష్ణారెడ్డి, ఏగూరి చిన్న పుల్లయ్య, గుడ్లూరు మాల్యాద్రి, చెన్ను ప్రసాదరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు (జివి), దేగా మాల్యాద్రియాదవ్, మందలి వెంకటకృష్ణారావు, కొమరి రాజు, వాయిల తిరుపతి, పామంజి రాజయ్య, అరగల శ్రీనివాసులు, కలవకూరి శ్రీనివాసులు, కలికి శ్రీనివాసులురెడ్డి, రేమాల గోవిందరెడ్డి, ఆత్మకూరి కలగయ్య, వియమ్‌యన్‌ఆర్ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో ఆకట్టుకున్న బుడతడు



కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కరెంటు చార్జీల బాధుడుపై శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెంలో వైసీపీ పోరుబాట కార్యక్రమంలో చిన్నబుడతడు పాల్గొని ప్రతిఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకున్నాడు. నల్లప్యాంటు, తెల్లబన్నీన్ ధరించి బన్నీన్ పై ప్రసన్నకుమార్‌రెడ్డి ఫొటో,నల్ల బ్యాజ్జీ నిధరించి వైసీపీరంగుల రిబ్బన్‌ను తలకు కట్టి చేతిలో వైసీపీ జెండాను పట్టు కుని ఆ ప్రాంతంలో తిరగడంప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ బుడ తడు కోవూరు జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత మనవడు కావడం విశేషం

విద్యుత్ చార్జీలు పది సార్లు పెంచింది వైసిపి హయాంలోనే టిడిపి నాయకుల విమర్శ

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త గత వైసిపి ప్రభుత్వం హయాంలో పది సార్లు విద్యుత్ చార్జిలు పెంచినేడు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య,ఏటూరు శివరామకృష్ణారెడ్డి, కోవూరు నాయకులు మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఈస్టర్న్ చానల్ డిస్టిబ్యూటర్ కమిటి చైర్మన్ బత్తల హరికృష్ణా,జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి,బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించా రు.బుచ్చి రెడ్డిపాళెంలోని లోటస్‌పాంట్‌లో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు ప్రజల్ని మభ్య పెట్టేందుకే వైసిపి నాయకులు ధర్నా చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయంలో 2014 నుండి 2019 వరకు 9 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా ఇస్తే వైసిపి హయంలో 7 గంటలు కరెంటు ఇచ్చిన విషయం ప్రజలకు గుర్తుందని అన్నారు. ప్రస్తుతం 2024లో అదికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులకు 9 గంటలు కరెంటు ఇస్తుందని వారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం పరిపాలన చేస్తుందని అన్నారు .కోవూరు నియోజకర్గం శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రావడం అదృష్టమని వారు కొనియాడారు. వైసిపినాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారు విమర్శించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకురాలు మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ,జిల్లా రైతుసంఘంనాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి ,ఇందుకూ రుపేట నాయకులు వీరేంద్రచౌదరి,వింజం రామానాయుడు, మోర్ల మురళీ ,దశరద్, దుగ్గిశెట్టి హరినాద్,ఉసురుపాటి ప్రసాద్, జనసేన నాయకులు ప్రసాద్,పెనుబల్లి శ్రీకాంత్, తమ్మిరెడ్డి మల్లికార్జున, కోవూరు నియోజకర్గంలోని తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై హోరెత్తిన నిరసన

కందుకూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవానలి డిమాండ్ చేస్తూ పెంచిన విద్యుత్ భారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ ,మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం గురువారం జరిగింది. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ట్రంకు రోడ్డు, పామూరు రోడ్డు, సర్కిల్, విప్పిగుంట రోడ్డులోని విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలపైన కూటమి ప్రభుత్వం వేసిన భారాన్ని రూ.15,485 కోట్ల తక్షణం ఉపసంహరించుకోవాలని, ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని కోరారు. అధికారంలోకి వచ్చేందుకు నోటికి వచ్చినట్లు హామీలను గుప్పించిన చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలపైన అనేక విధాలుగా భారాలను మోపుతున్నాడని అందులో భాగంగానే విద్యుత్ ఛార్జీలను అమాంతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విప్పగుంట రోడ్డులోని డీఈ విద్యుత్ కార్యాలయానికి చేరుకుని పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని వినతిపత్రం సమర్పించారు. పురవీధులలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని చెప్పి వైఎస్సార్‌సీపీ వ్రేణులు కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోకల కొండయ్య, ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, షేక్ రఫీ,పులిరమేష్, రావులకొల్లు బ్రహ్మానందం, కంపరాజు సాంబశివరావు, చీమల వెంకటరాజా, ఈ దర రమేష్, రేణమాల అయ్యన్న, గేరా, మనోహర్, పాశం కొండయ్య, పిడికిటి శంకర్,వల్లూరి కోటేశ్వరరావు,డిజైతన్య,వైసీపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం

సైదాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా క్షేత్ర స్థాయిలో రైతులకు రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తహశీల్దార్ ఈగా రమాదేవి తెలిపారు. మండల పరిధిలోని ఈదులవారికండ్రిక, కోమటిగుంట రాజుపాలెం గ్రామాల్లో శుక్రవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహశీల్దార్ ఈగా రమాదేవి భూ సమస్యలపై రైతుల వద్ద నుంచి 33 అర్జీలను స్వీకరించారు.రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు వరదబండి వెంకటేశ్వర్లరెడ్డి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, వీఆర్వో హరీష్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

టిడిపినేత మలిశెట్టి కుమార్తె నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే



కావలి, డిసెంబర్27 ప్రభాతవార్త టిడిపి రాష్ట్రకార్యదర్శి మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె హరిప్రియ నిశ్చితార్థవేడుకలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ నిశ్చితార్థవేడుకలో హరిప్రియ, సాయికుమార్‌లను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. వైకుంఠపురంలోని మలిశెట్టి నివా సంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు టిడిపి రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు పాల్గొన్నారు. మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి విజయలక్ష్మి దంపతులతో ఎమ్మెల్యే దగుమాటి ఆత్మీయంగా ముచ్చటించారు.

జెట్టి రాజగోపాల్‌రెడ్డికి సన్మానం



కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : పెన్నా డెల్టా ఆయకట్టు సంఘం చైర్మన్‌గా ఎంపికైన జెట్టి రాజగోపాల్‌రెడ్డిని డీఆర్‌డీఏ ఏపీఎం సుబ్బరాజుశాలు వాతోసత్కరించారు.ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు రాము, రాజశేఖర్, చైతన్య, శోభ, టీడీపీ సీనియర్ నాయకులు బాల రవి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి : మాజీ మంత్రి కాకాణి

వెంకటాచలం,డిసెంబర్ 27,ప్రభాతవార్త:ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి విద్యుత్ చార్జీలు పెంచమంటూ వేసిన వాగ్దానాన్ని విస్మరించి అధికారంలోకి రాగానే భారీగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు తీరని అన్యాయం చేశారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలంలో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహించిన పోరు బాట కార్యక్రమంలో కాకాణి ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించి వెంకటాచలం ఎలక్ట్రికల్ ఎఈకి వినతి పత్రం అందజేశారు.వెంకటాచలం సర్వేపల్లి రోడ్డు వద్ద నుంచి భారీగా జన సందోహం మధ్య ర్యాలీ నిర్వహించారు.అనంతరం కాకాణి మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబుకు అబద్దాలు చెప్పటం సహజమని అధికారంలోకి రాగానే ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయడు అన్నారు.చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రజలకు అవకాశం ఇస్తే అధికారంలోకి వచ్చాక ఐదు సంవత్సరాల పాటు కరెంటు చార్జీలు పెంచనంటూ ఇచ్చిన హామీ తాలుకా ఆడియోను కాకాణి వినిపించారు.ఆడియో విన్న ప్రజలు షేమ్... షేమ్... అంటూ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇప్పటికే కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందికి గురిచేస్తున్న అధికారులపై చర్యలు తప్పవు అన్నారు.వేలాదిగా తరలి వచ్చిన పోరు బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు : జిల్లా ఎస్పీ

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీలకుసం బంధించి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు ఫిజి కల్ మేజర్మెంట్, ఫిజికల్ ఎఫిషయన్స్ పరీక్షలను పోలీస్ పెరేడ్ మైదానంలో 30 నుండి జనవరి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీజి.కృష్ణకాంత్ వెల్లడించారు. జిల్లాలో 4690 మంది అభ్యరులలో 3,855మంది పురుషులు, 835 మంది స్త్రీలుఈ పరీక్షలకు అర్హతసాధించారని తెలిపారు.పోలీసు రిక్రూట్మెంట్‌కి సంబంధించి విధి నిర్వహణలో పాల్గొననున్న పోలీసు అధికారులు, సిబ్బందితో విధి విధానాలు, పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, బందోబస్తు తదితర అంశాలపై ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులకు అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, జిల్లాలో ప్రణాళికాబద్ధంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఈ దేహదారుఢ్య పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు వచ్చే అభ్యర్థులు తమతో పాటుగా ఒరిజినల్, అటెస్టడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఒరిజినల్ సర్టిఫికట్ లు సమర్పించని యెడల వారి అభ్యర్థిత్వం తిరస్కరించబడుతుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు పదో తరగతి నుండి తమ అకడమిక్ క్వాలిఫికేషన్ వరకు అన్ని సర్టిఫికెట్లను, కుల నివాస ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. కాల్ లెటర్ లో తెలిపిన తేదీ, సమయానికి అభ్యర్థులు హాజరు కావాలి. నిర్ణీత సమయానికి అభ్యర్థి హాజరు కాని యెడల అభ్యర్థులను అనుమతించబడదని, స్నేహితులు, బంధువులు కుటుంబ సభ్యులను అనుమతించబడదని,అభ్యర్థి ఒక్కరికి మాత్రమే మైదానంలోకి అనుమతి ఉందని స్పష్టంచేశారు.అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని, వారు దేహదారుఢ్య పరీక్షలు ముగించుకుని మై దానం నుండి తిరిగి వెళ్ళే వరకూ వారికి అర్థమయ్యే రీతిలో ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను సూచించారు.అభ్యర్థులు దళారులను నమ్మిమోసపోవద్దని, ఎవరైనాఉద్యోగాలుఇప్పి స్తామని,డబ్బులు ఇవ్వమని ప్రచారంచేసే వారి సమాచారాన్ని డయల్ 112లేదా స్థానిక పోలీసు వారికి తెలియ చేసిన యెడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,సమాచారం అందించినవారి వివరాలనుగోప్యంగా ఉంచుతామన్నారు.

వైఈఎస్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన బీద రవిచంద్ర

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యుడు, మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్సీ ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా యాదవ ఉద్యోగుల సొసైటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ని బీద రవిచంద్ర యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు, రాష్ట్ర స్థాయిలో యాదవ విద్యార్థులు ఉద్యోగులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం దిశలో గత పది సంవత్సరాలుగా విశేష కృషి చేస్తుందని, భవిష్యత్తులోనూ రాష్ట్రంలో యాదవ సామాజిక వర్గం విద్యా, ఉద్యోగ, ఉపాధి అంశాలలో క్రియాశీల భూమిక వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సొసైటీ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు దామేన బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, దుత్తలూరు మాజీ ఎంపీపీ కుర్తి రవీంద్రబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ యాదవ్, పల్లా శ్రీనివాసులు యాదవ్, ఉప్పుకొండయ్య, శ్రీనివాసులు, బాల సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, రంగ దొరబాబు, ప్రసాద్, గోపాల్, వెంగయ్య, మురళి, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల పట్టణంలోని యాదవ ఉద్యోగ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ ఓసీడబ్ల్యూఫ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని మినీ బైపాస్ రోడ్డు, అన్నమయ్య సర్కిల్ సమీపంలో ఉన్న సీపీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల చేతుల మీదుగా విద్యుతక్ష ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ రిజర్వేషన్ల వల్ల పదోన్నతుల విషయంలో అర్హత, ప్రతిభ కలిగిన ఓసీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోషన్లకు అర్హత ఉండి కూడా కింది స్థాయిలోనే ఉద్యోగ విరమణ చేస్తున్నారని తెలిపారు. బాధితులైన ఉద్యోగుల పక్షాన నిలిచిన విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కృషితో కోర్టు కేసులకు సంబంధించి అనుకూలంగా తీర్పులు తీసుకొచ్చినప్పటికి వాటిని పారదర్శకంగా అమలు చేయాల్సిన విద్యుత్ యాజమాన్యం అలసత్వం ప్రదర్శిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. త్వరితగతిన కోర్టు తీర్పులు అమలు చేయడానికి అవసరమైన మెరిట్ సీనియార్టి క్యాచ్ ఆఫ్ రూల్‌ను పాటించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ అన్ని స్థాయిల విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నెల్లూరు సర్కిల్ జిల్లా సెక్రటరీ శ్రీనివాసులు, అధ్యక్షుడు మునిశేఖర్ వందన సమర్పణతో కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాట్ల శ్రీధర శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆన్ ఇండియా ఈక్వాలిటీఫోరం జాతీయ అధ్యక్షుడు ఎం.నాగరాజు విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి, ఏపీడీసీఎల్ జనరల్ సెక్రటరీ వి.సతీష్ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, ఫంక్షన్ కమిటీ చైర్మన్ ఆదేపూడి సోమశేఖర్‌రెడ్డి, ఈపీడీసీఎల్ జనరల్ సెక్రటరీ తుంగా రామకృష్ణతోపాటు రాష్ట్ర, కంపెనీ స్థాయి జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

- జిల్లా పరిషత్ సీఈఓ ఎం. విద్యారమ ఆదేశం

- రెవెన్యూ సదస్సుల అర్జీలపై సీజీఓ టెలీ కాన్ఫెరెన్స్

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 27, ప్రభతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎం.విద్యారమ ఆదేశించారు.శుక్రవారం ముఖ్య మంత్రి కార్యాలయం నుంచి ఛీఫ్ గ్రీవెన్సెస్ అధికారి (సీజీఓ)చిన్నారావు రాష్ట్రంలోని జిల్లా పరిషత్ సీఈఓలతో టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీల పరిష్కారానికి చర్యలుచేపట్టాలని, అర్జీదారుల సమస్య పరిష్కారం అయితే అర్జీని క్లోజ్ చేయాలని, పరిష్కారం కాకుంటే ఎందుకు పరిష్కారం కాలేదో కారణాలను అర్జీదారునికి వివరించాలని స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను పరిశీలించే సిబ్బందితో జడ్పీ సీఈఓ విద్యారమ మాట్లాడారు.రెవెన్యూ సదస్సులలో అర్జీలు ఇచ్చే అర్జీదారుల పట్ల మర్యాద పూర్వకంగా ఉండాలని సూచించారు. ఒకవేళ అర్జీదారుని సమస్య పరిష్కారం కాకుంటే దానిపై సమా చారం సేకరించి అర్జీదారునికి వివరించాలని అన్నారు. పరిష్కారం కావల్సి ఉన్నప్పటికీ పరిష్కారం కాకుంటే అర్జీని మళ్లీతెరవాలని సూచించారు.అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా ప్రతిఒక్కరూ విధులు నిర్వహించాలని జడ్పీ సీఈఓ విద్యారమ స్పష్టం చేశారు.

పీఎంపీల సేవలు అమోఘం

నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం పేదలకు వైద్య సేవలను అందించడంలో ఆరోగ్యకర సమాజానికి నమ్మకమైన పేరు పీఎంపీలని, వారు ప్రజలకు అందిస్తున్న సేవలు అమోఘమని కార్పొరేషన్ కమీషనర్ మల్లవరపు సూర్యతేజ కొనియాడారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న దేవిశెట్టి స్వాములు రాజేశ్వరి కళ్యాణ మండపంలో 62వ పీఎంపీ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యతేజ పాల్గొన్నారు. మాట్లాడుతూ అనా రోగ్యం